బీసీ హాస్టల్ ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూలై 16 : హనుమకొండలోని గోకుల్‌నగర్‌లో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని మంగళవారం ప్రారంభించినట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు రాంరెడ్డి తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వసతి గృహ సంక్షేమ అధికారి సతీశ్‌రెడ్డి, జిల్లా బీసీ సహాయ అధికారులు శంకరయ్య, లక్ష్మణ్, సిబ్బంది వెంకటరమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ బస్‌స్టేషన్ నుంచి రాజధాని ఏసీ బస్సులు

హనుమకొండ చౌరస్తా, జూలై 16 : వరంగల్ బస్‌స్టేషన్ నుంచి రోజు ఉదయం 6, 7, 8 గంటలకు రాజధాని ఏసీ బస్సులు హైదరాబాద్‌కు నడుపుతున్నట్లు ఆర్‌ఎం విజయభాను తెలిపారు. ఈ బస్సులు కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, ఎంజీఎం, ములుగురోడ్డు స్టేజీల్లో ఆగి హనుమకొండ బస్‌స్టేషన్‌కు చేరుకుంటాయని, ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

'రుణమాఫీ జీవోను సవరించాలి'

ఐనవోలు, జూలై 16 : రైతులందరికీ లబ్ధి చేకూరేలా రుణమాఫీ జీవోను సవరించాలని సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఒక ప్రకటనలో కోరారు. రేషన్ కార్డు ఆధారంగా కాకుండా బ్యాంకులో క్రాప్‌లోన్ తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. గతంలో పాత పాస్ బుక్కుతో రుణాలు తీసుకున్న వారికీ వర్తింపజేయాలన్నారు.

తాజ్ ముష్తర్‌కు కాళోజీ ఫౌండేషన్ ఘన నివాళి

తాజ్ ముష్తర్(ఫైల్)

హనుమకొండ, జూలై 16 : సుప్రసిద్ధ ఉర్దూ కవి, బజ్ మే-ఏ-షాద్ వ్యవస్థాపకుడు, కాళోజీ రామేశ్వరరావు-షాద్ స్మారక పురస్కార గ్రహీత తాజ్ ముష్తర్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందగా, కాళోజీ ఫౌండేషన్, మిత్రమండలి ఆయనకు ఘన నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, వీఆర్ విద్యార్థి మాట్లాడుతూ తాజ్ ముష్తర్ కాళోజీ సోదరులకు అత్యంత ప్రియమైన సన్నిహితుడని, ఆదర్శ భావాలు, కులమతాలకతీతంగా కవిత్వాన్ని సృజించిన గొప్ప కవి అని పేర్కొన్నారు. ఆయన మరణం ఉర్దూ సాహిత్య లోకానికి తీరని లోటని, వరంగల్ సాహితీ ప్రపంచం మంచి మిత్రుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు అంపశయ్య నవీన్, ఆచార్య బన్న ఐలయ్య, పొట్లపల్లి శ్రీనివాసరావు, అనిశెట్టి రజిత, పందిళ్ల అశోక్ కుమార్, సిరాజొద్దీన్, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, తెలంగాణ రచయితల సంఘం వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులు పొట్లపల్లి శ్రీనివాసరావు, బిల్ల మహేందర్, ప్రతినిధులు నెల్లుట్ల రమాదేవి, కార్తీకరాజు, హాజీ నూరానీ, వల్స పైడి, బాలబోయిన రమాదేవి, గట్టు రాధిక సంతాపం తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MOHAMMED SHARUK KHAN S/o MOHAMMED PULATH KHAN (New Name) Previously called SHAKE SHARUF KHAN S/o POLATH KHAN SHAKE (Old Name) Age: 26 yrs, Occ: Coolie & R/o H.No. 7-146, Vill: Ghanpur (M), Ghanpur (M) Mandal of Jayashankar District T.S., India Solemnly declare.

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలి

బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూలై 16 : వర్షాలు కురుస్తున్న తరుణంలో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజినీర్లను ఆదేశించారు. మంగళవారం ఆమె హనుమకొండ పరిధిలోని జూ పార్క్ వెనుక వైపు ప్రాంతం, అంబేద్కర్ భవన్, ప్రెసిడెన్సీ స్కూల్, శ్రీసాయి నగర్ కాలనీ, నయీంనగర్ బ్రిడ్జి, అలంకార్ బ్రిడ్జి, అజర దవాఖాన ప్రాంతంలో నిర్మిస్తున్న బ్రిడ్జి, పోతన నగర్, వరంగల్ ప్రాంతం పరిధిలోని 12 మోరీలు, బట్టల బజార్, వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంతం, గోపాలస్వామి గుడి ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. అజర ఆస్పత్రి వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న చెట్టును వెంటనే తొలగించాలని డీఎఫ్‌వో శంకరలింగంను ఆదేశించారు. రెండు రోజుల కిత్రం కురిసిన వర్షానికి నీట మునిగిన ప్రాంతాల్లో చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాన్సూన్ బృందాలు, డీఆర్ఎఫ్, ప్రజారోగ్య విభాగం బృందాలు సమన్వయంతో పనిచేస్తూ వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, రంగారావు, రవికిరణ్, శానిటటీ సూపర్‌వైజర్ సాంబయ్య, భాస్కర్, ఏఈలు హరికుమార్, శ్రీకాంత్, హబీబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్, కరుణాకర్, శ్యామ్‌రాజ్, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

అజర దవాఖాన సమీపంలో బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

బదిలీలు నిలిపివేయాలని వినతి..

బల్దియాలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీ ప్రక్రియను నిలిపివేయాలని కార్మిక సంఘాల నేతలు కమిషనర్‌ను కోరారు. కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు. పారిశుధ్య కార్మికులు, జవాన్లు, చైన్‌మెన్, అటెండర్ల బదిలీ ప్రక్రియ ఏనాడూ జరుగలేదని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నాలుగో తరగతి ఉద్యోగుల్లో ఎక్కువగా దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటారని, మానవతా దృక్పథంతో ఉద్యోగుల బదిలీల ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు బొట్ల భిక్షపతి, వేల్పుల ధర్మరాజు, బొట్ల రమేశ్, రాజారపు భాస్కర్ ఉన్నారు.

పీఏసీఎస్‌ల బలోపేతానికి రూ. 460కోట్ల రుణం

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సుబేదారి, జూలై 16 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి రూ.460 కోట్లు రుణాలు మంజూరు చేశామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. మంగళవారం నక్కలగుట్టలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నేషనల్ బ్యాంకు అగ్రికల్చర్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు) ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్భర్ భారత్ అభియాన్ పథకం ద్వారా గోదాములు, భవనాలు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేశామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో నాబార్డు జీఎం ఉషా, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, పౌల్ట్రీ ఫార్మ్స్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

నగరంలోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు చేస్తున్న రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యులు

వరంగల్, జూలై 16 : స్కానింగ్ సెంటర్లు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్లు జమునాదేవీ, బిందు హెచ్చరించారు. మంగళవారం హనుమకొండలోని స్కానింగ్ సెంటర్లు, దవాఖానలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలికల నిష్పత్తి తగ్గుతున్న క్రమంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. స్కానింగ్ వచ్చిన గర్భిణులతో మాట్లాడారు. స్కానింగ్‌కు రెఫర్ చేసిన వారి వివరాలతో పాటు ఫారం ఎఫ్, రెఫర్ స్లిప్పులను భద్రపర్చాలని ఆదేశించారు. పీహెచ్ఎన్ మంగమ్మ, డీఈవో సందీప్ పాల్గొన్నారు.

ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

మడికొండ, జూలై 16 : బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని మడికొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేశ్ జల్సాలకు అలవాటుపడి, బైకులను ఎత్తుకెళ్లి డబ్బు సంపాదించాలనుకున్నాడు. తన స్నేహితుడైన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన వాంకుడోత్ రాకేశ్‌తో కలిసి దొంగతనానికి సిద్ధపడ్డాడు. ఈ క్రమంలో జగిత్యాల, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలుమార్లు బైకులను చోరీ చేసి పట్టుబడి జైలుకు వెళ్లాడు. విడుదలై నప్పటికీ మార్పు రాకపోగా హైదరాబాద్, మడికొండ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. రమేశ్ ఎత్తుకెళ్లిన వాహనాలను రాకేశ్ విక్రయించేవాడు. పోలీసులు మడికొండ చౌరస్తాలో తనిఖీ చేస్తుండగా రమేశ్ వాహనం ఆపకుండా వెళ్లగా, అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నేరాన్ని అంగీకరించి మరో నిందితుడు రాకేశ్ సమాచారం అందించాడు. కాగా, రాకేశ్‌ను అతడి ఇంటి వద్ద అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.8లక్షలు విలువైన మరో తొమ్మిది బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను పట్టుకున్న ఎస్సైలు రాజబాబు, దివ్య, ఏఎస్ఐ సల్మాన్‌పాషా, ఏఎస్సై రమేశ్, హెడ్ కానిస్టేబుళ్లు రామచంద్ర, రామనాథం, జంపయ్య, కానిస్టేబుల్స్ రవి, నాగేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్లు నగేశ్, ప్రవీణ్‌ను ఏసీపీ తిరుమల్, ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ అభినందించారు.

పోలీసులమంటూ దోచుకున్నారు..

పరకాల, (నడికూడ), జూలై 16 : పోలీసులమంటూ వాహనదారులను బెదిరించి రూ.10వేలు లాక్కోవడంతో పాటు కారును చోరీ చేయడానికి ప్రయత్నించిన ఘటన మండలంలోని రామకృష్ణాపురం పరిధిలో జరిగింది. దామెర ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లా నాచారం గ్రామానికి చెందిన దుండ్ర అనిల్ తన స్నేహితులతో కలిసి సోమవారం రాత్రి హనుకొండ నుంచి స్వగ్రామానికి కారులో వెళ్తున్నాడు. నడికూడ మండలం రామకృష్ణాపురం శివారులో రహదారి పక్కన కారు పెట్టుకున్న గుర్తు తెలియని వ్యక్తులు వీరి కారును ఆపి పోలీసులమంటూ బెదిరించారు. వీరి వద్ద నుంచి రూ.10వేల నగదు, రెండు సెల్‌ఫోన్లను తీసుకోవడంతో పాటు అనిల్ ప్రయాణిస్తున్న కారును తీసుకుని కంఠాత్మకూర్ నుంచి హనుమకొండ వైపు వెళ్లారు. కంఠాత్మకూర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బారికేడ్లను ఢీ కొట్టారు. గమనించిన స్థానికులు వారిని కాపాడేందుకు వెళ్లగా దూషించారు. దీంతో స్థానికులకు వారికి తోపులాట జరిగింది. దీంతో ఆ కారును అక్కడే వదిలి సదరు వ్యక్తులు పరారయ్యారు. ఈ ఘటనపై అనిల్ తన స్నేహితులతో కలిసి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉత్తమ సేవలు అందించాలి

సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందిస్తున్న డీఎం

పరకాల, జూలై 16 : ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు డిపో ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని పరకాల డిపో మేనేజర్ రవిచందర్ పేర్కొన్నారు. డిపో పరిధిలో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లు, కండక్టర్లను సన్మానించారు. డ్రైవర్ల విభాగంలో కే శ్రీనివాస్, టీ ప్రకాశ్, కే లక్ష్మీపతి, కండక్టర్ల విభాగంలో ఎంకే స్వామి, వీఎన్ రెడ్డి, ఎస్ మధు, వీఎల్ నారాయణలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కమలాపూర్, జూలై 16 : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన మొండెడ్డుల శ్రీకాంత్ ఇటీవల బ్లడ్ క్యాన్సర్‌తో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని సహోద్యోగులు మంగళవారం పరామర్శించారు. ఈ మేరకు రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ జియో కంపెనీ సీనియర్ మేనేజర్ పోతిరెడ్డి నవీన్, ఉద్యోగులు కృష్ణంరాజు, శ్రావణ్, మణికంఠ, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ చేయూత

పరకాల : బాధిత కుటుంబానికి పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి చేయూతనందించాడు. పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన గూడెల్లి రవి రాకేశ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి కౌన్సిలర్ 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశాడు.

నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జూలై 16 : వివిధ పనులపై కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. దరఖాస్తుల నమోదు, సవరణల వివరాలను పరిశీలించారు. అనంతరం జనన, మరణ, ప్రజారోగ్య విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం చాంబర్లను తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎంహెచ్‌వో రాజేశ్, కార్యదర్శి విజయలక్ష్మి, ఎస్ఈ కృష్ణారావు, పీఆర్‌వో ఆయూబ్ అలీ, సూపరింటెండెంట్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

కార్యాలయంలో తనిఖీలు చేస్తున్న మేయర్ సుధారాణి

బోనాల పండుగకు విస్తృత ఏర్పాట్లు..

నగరంలో జరుగనున్న బోనాల పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్‌లో శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులతో బోనాల పండుగల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆషాడం నేపథ్యంలో బీరన్న, పోచమ్మ బోనాల పండుగలు ఘనంగా నిర్వహిస్తారని, మహిళలు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయాలకు లైటింగ్, రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలన్నారు. మ్యాన్‌హోల్స్‌పై కప్పులు వేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికిరణ్, సంతోష్‌బాబు, రంగారావు, శివానంద్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి : డీఆర్‌డీవో

దామెర, జూలై 16 : ఉపాధిహామీ పథకంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఆర్‌డీవో నాగపద్మజ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక సభకు హాజరయ్యారు. 2023-24 లో గ్రామాల్లో జరిగిన ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ బృందాల సభ్యులు ఇచ్చిన నివేదికను సభకు సమర్పించారు. కోగిల్వాయిలో పనులు చేయకున్నా కూలి డబ్బులు చెల్లించడం, పంచాయతీ రాజ్ విభాగంలో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపాలు ఉండడం, ఊరుగొండలో రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, పని చేయకున్నా కూలీలకు రూ.1,621 చెల్లించడం, ఓగులాపురంలో రవికి అదనంగా ఒక రోజు కూలీ చెల్లించడం, పలు గ్రామాల్లో హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోయాయని సామాజిక తనిఖీ బృందాల సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ.. మండలంలో రూ.4.17కోట్ల విలువైన పనులు జరిగాయన్నారు. ఈజీఎస్ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎఫ్ఏలు, టీఏలు, పీఆర్ ఏఈ, సీవోలకు కలిపి రూ.37,870 జరిమానా విధించినట్లు తెలిపారు. ఎంపీడీవో కల్పన, జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి శ్రీనివాస్, ఎస్‌టీఎం సాయి జ్ఞానేందర్, అంబుడ్స్‌మెన్ నాగరాజు, ఏఎండీవీసీ సాగరిక, డీటీసీ శ్రీధర్, ఏపీఎం శారద, పీఆర్ఏఈ లత, ఎస్ఆర్‌పీ కొమురయ్య, ఈసీ రాజేశ్ పాల్గొన్నారు.

'ఫ్రీ బస్సు'తో జీవనోపాధి కోల్పోతున్నాం

సమావేశంలో మాట్లాడుతున్న రఘు

హనుమకొండ చౌరస్తా, జూలై 16 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు వల్ల ఆటోడ్రైవర్లు జీవనోపాధి కోల్పోతున్నారని, ప్రభుత్వం మళ్లీ ఆలోచించాలని కాకతీయ ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు రాయికంటి రఘు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ విధానంలో ర్యాపిడో తక్కువ ధరలను నిర్ణయించి ప్రయాణికులను చేరవేస్తూ ఆటోడ్రైవర్స్ పొట్టకొడుతున్నదని, ఆటో సంఘాలతో చర్చించి మినిమం చార్జీ నిర్ణయించాలని కోరారు. సీఎన్జీ బంకులు లేక గంటన్నర క్యూలైన్‌లో ఉండాల్సి వస్తున్నదని, మరికొన్ని బంకులను ఏర్పాటు చేయాలని, లేకపోతే ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి డ్రైవర్‌కు రూ.12 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతూ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పోలీసులు, ఫైనాన్షియర్ల నుంచి ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శులు ఎండీ షఫీక్ అహ్మద్, భూక్యా రామకృష్ణ, సభ్యులు జక్కు శ్రీను, సయ్యద్ గౌస్, దుర్గాదాస్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

ముల్కనూరు సహకార సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, జూలై 16 : ఆయిల్‌పామ్ తోటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందొచ్చని ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు కేఎన్ బయోసైన్సెస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం సాగునీటి వసతి ఉంటేనే ఈ పంట వేయాలన్నారు. డ్రిప్పును వినియోగిస్తే నీటిని పొదుపుగా వాడుకోవచ్చని, ఎరువులను సైతం డ్రిప్పు ద్వారానే పంపొచ్చని తెలిపారు. నాలుగేళ్లలో గెలలు చేతికి వస్తాయన్నారు. ముల్కనూరు సహకార సంఘంలో నీటి లభ్యత ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపడం అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 7500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు సాగవుతున్నాయని చెప్పారు. టన్నుకు రూ. 13వేలు ఉండగా రూ. 15వేల మద్దతు ధర కల్పించాలని వివిధ రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి 500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేఎన్ బయోసైన్స్ ఎండీ కుశాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇప్పటికే గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అనువైన భూమిని కేటాయిస్తే ఇక్కడే ఫ్యాక్టరీని నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. అనంతరం ఇఫ్‌కో కంపెనీ ముల్కనూరు సహకార సంఘానికి అందజేసిన రెండు డ్రోన్లను ప్రదర్శనకు పెట్టారు. ఇఫ్‌కో హనుమకొండ ఫీల్డ్ ఆఫీసర్ అక్షయ్ రెడ్డి, జైన్ ఇరిగేషన్ జోనల్ మేనేజర్ భవానీప్రసాద్, ఉద్యానశాఖ మండలాధికారి మానస, మండల వ్యవసాయాధికారి అఫ్జల్ పాషా, జీఎం మారుపాటి రాంరెడ్డి పాల్గొన్నారు.

నోర్లు తెర్చుకున్న మ్యాన్‌హోల్స్

- కర్రలు, కొమ్మలు, బాటిల్‌తో ప్రమాద హెచ్చరికలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

రెడ్డికాలనీలో మ్యాన్‌హోల్‌పై కర్ర పెట్టి, వాటర్ బాటిల్‌ను ఏర్పాటు చేసిన స్థానికులు

బాలసముద్రంలోని శ్రీదేవి ఏషియన్‌మాల్ మలుపు వద్ద రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన చెట్టుకొమ్మ

హనుమకొండ చౌరస్తా, జూలై 16 : నగరంలోని పలు కాలనీల్లో మ్యాన్‌హోల్స్ నోర్లు తెరుచుకున్నాయి. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా కాలనీవాసులే సొంతంగా ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసుకున్నారు. రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్స్‌లో ఎవరూ పడకుండా కర్రలు, బాటిళ్లు, చెట్ల కొమ్మలు పెట్టారు. హనుమకొండ రెడ్డికాలనీ, బాలసముద్రంలో 10 రోజులుగా ఇలాగే ఉన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నీలా మాతగా భద్రకాళీ

వరంగల్, జూలై 16 : భద్రకాళీ శాకంబరీ నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో పదకొండో రోజు అమ్మవారిని నీలా మాతాగా అలంకరించారు. సోమవారం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం కాళీ క్రమం అనుసరించి ఉదయం భద్రకాళీ అమ్మవారిని నీలా మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

జిల్లాలో బదిలీల ప్రక్రియ ప్రారంభం

8 శాఖల నుంచి 171 మందికి కౌన్సెలింగ్

హనుమకొండ, జూలై 16 : రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూ జీవో 80 జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం జిల్లాలో బదిలీల ప్రక్రియను ప్రారంభించారు. కలెక్టరేట్‌లో 8 శాఖలకు చెందిన 171 మందికి బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో వైవీ గణేశ్, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ నిర్వహించారు. మొదటి రోజు పంచాయతీ ఆఫీస్, విద్య, ఆర్‌అండ్‌బీ, సంక్షేమ, వైద్యారోగ్య, వెటర్నరీ, పశుసంవర్ధక, ట్రైబల్ వెల్ఫేర్, ఏడీ ఎన్‌సీసీ గ్రూప్ శాఖల ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. మిగిలిన శాఖలకు బుధవారం కౌన్సెలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. అందరికీ 19, 20 తేదీల్లోగా బదిలీ ఉత్తర్వులు అందజేయనున్నారు. జిల్లాలో 350 నుంచి 400 మంది బదిలీ అయ్యే అవకాశాలున్నట్లు తెలిసింది. జిల్లా పంచాయతీ శాఖ నుంచి మొత్తం 60 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో ఎంపీవోలు ముగ్గురు, గ్రేడ్ -1 పంచాయతీ సెక్రటరీలు ముగ్గురు, గ్రేడ్ -2 ఉద్యోగులు ఏడుగురు, గ్రేడ్ -3 ఏడుగురు, గ్రేడ్ -4 ఉద్యోగులు 40 మంది ఉన్నట్లు డీపీవో వర్గాలు తెలిపాయి. బదిలీల్లో టీఎన్జీవో యూనియన్